ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 21.07.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భవిష్యత్తులో దేశంలో జరిగే ఏ పరీక్షలో కూడా పేపర్ లీకేజ్ లేకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

2. నీట్ పేపర్ తో సహా వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు ఈ ఉదయం వాయిదా పడ్డాయి.

3. సిక్కిం లోని , నాంచీ జిల్లాలో నిర్మాణంలో ఉన్న జల విద్యుత్ ప్రాజెక్ట్ లో కూలిపోయిన సొరంగం నుంచి కార్మికులను కాపాడేందుకు సహాయ రక్షణ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

4. దేశంలో అనేక ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.

**FINAL DAY-PM-NDA MEETING**:

ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా భవిష్యత్తులో జరిగే పరీక్షల్లో పేపర్ లీక్‌లను నివారించడానికి అన్ని వర్గాలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన నీట్ పరీక్షా పేపర్ లీకేజీలో ప్రమేయం ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి, దేశ యువత ప్రయోజనాలను పరిరక్షించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. పార్లమెంటు భవన సముదాయంలో ఈరోజు జరిగిన నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో (దీనిని 'మంగళ్ మిలన్' అని కూడా పిలుస్తారు)

ప్రధానమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ గురించి సమాచారం అందిన వెంటనే ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుందని ప్రధాని మోదీ సమావేశంలో పేర్కొన్నట్లు తెలిపారు. పేపర్ లీక్ కేసులో ప్రమేయం ఉన్న వారందరినీ అరెస్ట్ చేశామని, ప్రస్తుతం 13 మంది నిందితులు జైలులో ఉన్నారని మోదీ చెప్పారు. బాధ్యులకు వీలైనంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని ప్రధాని నొక్కి చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీక్‌లు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకున్నట్లు ప్రధాని తెలిపారు.

**(బైట్ - కిరణ్ రిజిజు)**

భారతదేశం పలు దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించినట్లు రిజిజు తెలిపారు. ప్రతి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలోనూ భారతీయ రైతుల ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యతనిచ్చినట్లు మోదీ చెప్పారు. రైతుల సంక్షేమం, జాతీయ ప్రయోజనాలే ధ్యేయంగా ఈ ఒప్పందాలన్నీ కుదిరాయని ఆయన ఉద్ఘాటించారు. పార్లమెంటు జరుగుతున్న వర్షాకాల సమావేశాలను ప్రస్తావిస్తూ, బిల్లుల ఆమోదానికి ఎన్డీయే నిర్మాణాత్మక, సానుకూల పాత్ర పోషిస్తుందని ప్రధాని అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు సహకరించాలని రిజిజు విజ్ఞప్తి చేశారు. రాజకీయ భేదాభిప్రాయాలు ఉండవచ్చు కానీ, దేశానికి సేవ చేయడానికి, దాని భవిష్యత్తును కాపాడటానికి, యువత సంక్షేమం కోసం పనిచేయడానికే పార్లమెంటు సభ్యులందరూ ఎన్నికయ్యారని ఆయన అన్నారు. విశాల జాతీయ ప్రయోజనాల దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, భారతదేశంలో అత్యధిక కాలం పాటు ఎన్నికైన ప్రధాన మంత్రిగా సేవలందించిన నరేంద్ర మోదీని సత్కరిస్తూ ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాలు అభినందన తీర్మానాన్ని ఆమోదించాయి.

NSD

**REV. DAY-PARLIAMENT**:

నీట్ పేపర్ లీక్ కేసుతో పాటు పలు ఇతర అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం కారణంగా పార్లమెంటు ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైనప్పుడు, సభాపతి ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టడానికి ప్రయత్నించినప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశాన్ని లేవనెత్తారు. సభ నిర్వహణలో సహకరించాలని ప్రతిపక్షాలను ఓం బిర్లా కోరినప్పటికీ, సభ్యులు నిరసన కొనసాగించడంతో లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. రాజ్యసభలో కూడా వాయిదాలు జరిగాయి . కేంద్ర మంత్రులు పత్రాలను సమర్పించిన తర్వాత, ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేను మాట్లాడేందుకు అనుమతించారు. నీట్ అంశంపై నిన్న న్యూఢిల్లీలో జరిగిన విద్యార్థి నిరసనల గురించి ఖర్గే ప్రస్తావించారు. ఆ తర్వాత ప్రతిపక్ష, అధికారిక బెంచ్‌ల గందరగోళం కారణంగా ఎగువ సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

NSD

**SIKKIM - RESCUE OPERATION**:

సిక్కింలోని నామ్చి జిల్లా సమర్‌దుంగ్‌లో ఉన్న NHPC తీస్తా స్టేజ్-VI జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్న సొరంగంలో చిక్కుకున్న ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడానికి గాలింపు రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. నామ్చి జిల్లా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం, రక్షణ బృందాలు ఇప్పటివరకు తొమ్మిది మృతదేహాలను వెలికితీశాయి. కొండచరియలు విరిగిపడటం వల్ల దెబ్బతిన్నట్లు భావిస్తున్న ఈ సొరంగంలో సుమారు 25 మంది చిక్కుపడి ఉంటారని అనుమానిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ గోలేతో ఫోన్ లో మాట్లాడారు. ఈ పరిస్థితిని సహాయక చర్యలను ప్రధాని మోదీ సమీక్షించారు. గాలింపు రక్షణ చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఇప్పటికే సంబంధిత అధికారులందరినీ ఆదేశించారు. నామ్చి జిల్లా యంత్రాంగం, ఎన్‌హెచ్‌పీసీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్, సిక్కిం పోలీసులు, అగ్నిమాపక అత్యవసర సేవల

విభాగం, ఆరోగ్య శాఖ ఇతర శాఖల సహకారంతో ఈ సహాయక చర్యలను నిరంతరం కొనసాగిస్తోంది.

NSD

**PARLIAMENT-AMIT SHAH**:

సక్కిమ్ నామ్చీ జిల్లాలోని నిర్మాణంలో ఉన్న సొరంగం వద్ద కొండచరియలు విరిగిపడిన ఘటనకు సంబంధించి ప్రస్తుత పరిస్థితి కొనసాగుతున్న సహాయక చర్యల గురించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రక్షణ చర్యల్లో అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, బాధితులకు అండగా ఉంటామని హోంమంత్రి భరోసానిచ్చారు.

NSD

**EC – CONFERENCE**:

పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని మరింత సమగ్రంగా, సురక్షితంగా అందుబాటులోకి తీసుకువచ్చే ప్రక్రియపై చర్చించడానికి ఎన్నికల సంఘం ఈరోజు కోల్‌కతాలో ఒక అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తోంది. ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ (IIIDEM) ఇంటర్నేషనల్ ఐడియా (International IDEA) సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 24 ఎన్నికల జిల్లాల నుండి ఎన్నికల అధికారులు, అలాగే భారతదేశం పలు ఇతర దేశాల నుండి ఎన్నికల నిర్వాహకులు, విధాన రూపకర్తలు, విద్యావేత్తలు ఎన్నికల నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పోస్టల్ బ్యాలెట్లు ప్రత్యేక ఓటింగ్ ఏర్పాట్లను మరింత సమగ్రంగా, అందుబాటులోకి తీసుకురావడం సురక్షితం చేయడంపై ఈ చర్చలు కేంద్రీకృతమై ఉంటాయి.

NSD

**RS- COAL:**

జాతీయ బొగ్గు నొటిఫికేషన్ (గ్యాసిఫికేషన్) మిషన్ కింద 2030 నాటికి 100 మిలియన్ టన్నుల బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యాన్ని సాధించాలనే అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని

నిర్దేశించుకున్నామని కేంద్ర బొగ్గు గనుల శాఖ రాష్ట్ర మంత్రి సతీష్ చంద్ర దూబే తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో మంత్రి నిన్న మాట్లాడుతూ , ఇప్పటివరకు సుమారు 22.6 మిలియన్ టన్నుల వార్షిక బొగ్గు గ్యాసిఫికేషన్ సామర్థ్యం అందుబాటులో ఉందని లేదా అమలులో ఉందని వెల్లడించారు. జాతీయ లక్ష్యాన్ని సాధించే దిశగా మరింత ముందుకు వెళ్లడానికి , ప్రభుత్వం 37 వేల 500 కోట్ల రూపాయల ఆర్థిక వ్యయంతో సర్ఫేస్ కోల్ అండ్ లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల ప్రోత్సాహం కోసం మరో పథకాన్ని ఆమోదించిందని ఆయన చెప్పారు.

NSD

**NSA AWARD:**

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఈ ఏడాది ప్రతిష్టాత్మకమైన లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. లోకమాన్య తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 1న పూణేలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. లోకమాన్య తిలక్ స్మారక ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ రోహిత్ తిలక్ విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ అవార్డు ప్రదానోత్సవానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా , మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, సునేత్ర పవార్ హాజరవుతారు.

NSD

**EVE IMD-WEATHER:**

భారత వాతావరణ శాఖ ( IMD) రేపు హిమాచల్ ప్రదేశ్ జమ్మూ కాశ్మీర్‌లలో అక్కడక్కడ బలమైన (అత్యంత భారీ) వర్షాలతో కూడిన భారీ వర్షపాతం పడే అవకాశం ఉందని రెడ్ కలర్ హెచ్చరిక జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లో ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తర ప్రదేశ్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాబోయే రెండు మూడు రోజుల్లో మధ్యప్రదేశ్ , బీహార్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్ ఈశాన్య భారతదేశంలోని కొన్ని భాగాలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు నెలకొంటాయి. అలాగే రేపు ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కర్ణాటక,

తెలంగాణ, విదర్భ, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు , మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

**ASSAM – FLOOD**:

అస్సాంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నదులు పొంగి ప్రవహిస్తుండటంతో వరద పరిస్థితి మరింత క్షీణించింది, దీంతో మృతుల సంఖ్య 10కి పెరిగింది. తాజా నివేదిక ప్రకారం, జోర్హాట్, చరైదేవ్, దిబ్రూగర్, శివసాగర్, ధేమాజి, తిన్సుకియా గోలాఘాట్‌లతో సహా రాష్ట్రంలోని 16 జిల్లాలు వరద ప్రభావానికి గురయ్యాయి. మొత్తం 45 రెవెన్యూ సర్కిల్స్, 794 గ్రామాలు నీట మునిగాయి, దీనివల్ల మూడు లక్షలకు పైగా ప్రజలు ప్రభావితమయ్యారు. 19 వేలకు పైగా హెక్టార్లలో పంట పొలాలు నీట మునిగాయి. నిన్న ఐదు వరద సంబంధిత మరణాలు సంభవించడంతో, రాష్ట్రంలో మొత్తం వరద మరణాల సంఖ్య 10కి చేరుకుంది. అత్యధికంగా ప్రభావితమైన జిల్లాలలో శివసాగర్ చరైదేవ్ జోర్హాట్ ఉన్నాయి. ప్రభావిత ప్రాంతాలలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మొత్తం 101 సహాయ శిబిరాలు పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి 9,600 మందికి పైగా ఆశ్రయం కల్పించారు. NDRF, SDRF, సైన్యం ఇతర ఏజెన్సీలు వరద ప్రభావిత ప్రాంతాల నుండి 6,700 మందికి పైగా రక్షించాయి. వరద నీరు కోత కారణంగా అనేక రోడ్లు, కరకట్టలు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. కాగా, పట్టణ ప్రాంతాల్లో సంభవించిన వరదల కారణంగా జోర్హాట్, కామరూప్ కామరూప్ మెట్రోపాలిటన్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలలో దాదాపు 7,800 మంది ప్రభావితమయ్యారు.

NSD

**FINAL DAY-PM-NDA MEETING**:

Prime Minister Narendra Modi has called for coordinated efforts by all stakeholders to prevent paper leaks in future examinations across the country. Mr Modi reiterated the government's commitment to ensuring strict action against those involved in recent NEET examination paper leaks and safeguarding the interests of the country's youth. The Prime Minister said this while addressing the National Democratic Alliance (NDA) Parliamentary Party meeting also known as Mangal Milan at Parliament

House complex today. Talking to the media, Parliamentary Affairs Minister Kiren Rijiju said that during the meeting, Prime Minister Modi said that the government acted immediately after receiving information about the NEET paper leak. Mr Modi said that all those involved in the paper leak case have been arrested, with 13 accused currently lodged in jail. The Prime Minister stressed that those responsible should face the strictest possible punishment. Mr Rijiju said that during the meeting, the Prime Minister said that strict steps have been taken to prevent such paper leaks in the future. **(BYTE - KIREN RIJIJU)** Mr Rijiju said that Prime Minister Modi also spoke about the Free Trade Agreements that India has signed with several countries. During the meeting, Mr Modi said that in every Free Trade Agreement, the interests of Indian farmers have been given the highest priority. He emphasized that all such agreements have been concluded keeping the welfare of farmers and the national interest at the forefront. **BYTE - KIREN RIJIJU)** Referring to the ongoing Monsoon Session of Parliament, the Prime Minister said the NDA will play a constructive and positive role in ensuring the passage of Bills. Mr Rijiju appealed to opposition parties to cooperate in Parliament, saying that while political differences may exist, all Members of Parliament have been elected to serve the nation, safeguard its future, and work for the welfare of its youth. He called upon all political parties to work together in the larger national interest. During the meeting, NDA alliance partners passed a congratulatory motion honouring Prime Minister Narendra Modi for becoming the longest-serving elected Prime Minister of India.

**REV. DAY-PARLIAMENT**:

Both the Houses of Parliament have been adjourned till 12 noon over the opposition uproar on various issues, including the NEET paper leak case. When the Lok Sabha began its proceeding at 11 AM, Speaker Om Birla tried to take up the Question Hour, but the opposition members raised the issue of the paper leak of NEET examination. Mr Birla urged the opposition to cooperate in running the House, but the opposition members continued with their protest, which led to adjournment of the Lok Sabha till 12 noon. The same scene was also witnessed in the Rajya Sabha. After laying of papers by the Union Ministers, Chairman C P Radhakrishnan allowed the Leader of opposition Mallikarjun Kharge to raise their issue. Mr Kharge raised the issue of student protests yesterday in New Delhi over the NEET

issue. After that, due to uproar by the opposition and treasury benches the Upper House was adjourned till 12 noon.

**PARLIAMENT-AMIT SHAH**:

Union Home Minister Amit Shah spoke with Chief Minister of Sikkim Prem Singh Tamang and enquire about the situation and the ongoing rescue operations following the landslide at the under-construction tunnel in Namchi District. Home Minister assured all possible help in rescue efforts and assistance to the affected people.

**SIKKIM - RESCUE OPERATION**:

In Sikkim, search and rescue operations are underway to safely evacuate people trapped inside the under-construction tunnel of the NHPC Teesta Stage VI Hydroelectric Project at Samardung in Namchi district. Senior Superintendent of Police of Namchi district has said that nine bodies have been recovered by the rescue teams so far. Around 25 people are suspected to have been trapped inside the tunnel, which is believed to have been damaged following landslides. Prime Minister Narendra Modi spoke with Sikkim Chief Minister Prem Singh Tamang Golay. Mr. Modi took stoke of the situation and rescue measures. The Chief Minister has already instructed all concerned to carry out search and rescue measures on a war footing . The Namchi District Administration, in coordination with NHPC officials, SDRF, NDRF, Sikkim Police, Fire and Emergency Services, the Health Department, and other line departments, is continuously carrying out the operation.

**EC – CONFERENCE**:

The Election Commission is organising an international conference in Kolkata today to discuss the process of making the postal ballot system more inclusive, secure, and accessible. The conference is being jointly organised by the India International Institute of Democracy and Election Management (IIIDEM) and International IDEA. ***Election officials from all 24 electoral districts of West Bengal will attend the event, along with election administrators, policymakers, academics, and election experts from India and several other countries. The***

***discussions will focus on ways to make postal ballots and special voting arrangements more inclusive, accessible, and secure.***

**ASSAM – FLOOD**:

Assam's flood situation has deteriorated further, with the death toll rising to 10 amid incessant rainfall and swelling rivers across the state. According to latest report, 16 districts have been affected in the state, including Jorhat, Charaideo, Dibrugarh, Sivasagar, Dhemaji, Tinsukia and Golaghat. A total of 45 revenue circles and 794 villages remain inundated, affecting over three lakh people. More than 19 thousand hectares of crop area are under water. Five flood-related deaths have been reported yesterday, taking the overall flood-related death toll in the state to 10. Two persons have also been reported missing on the day. The worst-affected districts include Sivasagar, where over 1.57 lakh people are affected, Charaideo with more than 1.04 lakh, and Jorhat with nearly 51 thousand people affected. Relief and rescue operations are continuing in the affected areas. Altogether, 101 relief camps and distribution centres have been opened, sheltering more than 9,600 people. NDRF, SDRF, Army and other agencies have rescued over 6,700 people from flood-hit areas. Several roads, embankments and other infrastructure have also suffered damage due to floodwaters and erosion. Meanwhile, urban flooding has affected parts of Jorhat, Kamrup and Kamrup Metropolitan districts, impacting nearly 7,800 people.

**RS- COAL:**

Union Minister of State for Coal and Mines Satish Chandra Dubey has informed that National Coal Gasification Mission has set the ambitious target of achieving 100 Million Tonnes (MT) of coal gasification capacity by 2030. In a written reply to a question in the Rajya Sabha, the Minister today said that so far, approximately 22.6 Million Tonnes Per Annum (MTPA) of coal gasification capacity is operational or under implementation. He said, to further progress to achieve the national target , the Government has approved another Scheme for Promotion of Surface Coal and Lignite Gasification Projects with a financial outlay of 37 thousand 500 crore rupees..

**NSA AWARD:**

National Security Adviser Ajit Doval has been selected for this year's prestigious Lokmanya Tilak National Award. The award will be presented on August 1 in Pune on the occasion of the 106th death anniversary of Lokmanya Tilak. Lokmanya Tilak Smarak Trust President Dr. Rohit Tilak announced this at a press conference today. Union Home Minister Amit Shah, Maharashtra Chief Minister Devendra Fadnavis, Deputy Chief Minister Eknath Shinde and Deputy Chief Minister Sunetra Pawar will attend the award ceremony.

**EVE IMD-WEATHER:**

India Meteorological Department (IMD) has issued a red colour warning for very heavy rainfall with isolated extremely heavy rainfall over Himachal Pradesh and Jammu and Kashmir tomorrow. Heavy rainfall is also expected over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradesh, Uttarakhand, Jharkhand, Odisha, Uttar Pradesh during the next two days. Similar weather conditions will prevail over Madhya Pradesh, Bihar, Chhattisgarh, West Bengal, and parts of North East India during the next two to three days. The Met Department also forecast thunderstorms accompanied by lightning and gusty winds over Andhra Pradesh, Tamil Nadu, Puducherry, Karaikal, Karnataka, Telangana, Vidarbha and Andaman and Nicobar Islands tomorrow. A fresh spell of rain brought relief from heat to the people of Delhi. IMD also forecast a generally cloudy sky tomorrow for Delhi. According to the Weather Agency, the maximum temperature will be around 31 to 33 degree Celsius in the National Capital while the minimum temperature will hover around 24 to 26 degree Celsius tomorrow.